
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక





సంపుటి : 1 సంచిక : 249 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 21 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 249 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 21 july 2024 PAGES : 8 PRICE : 5/-

# జగన్‌ను లైట్ తీస్కోండి..!

- టీడీపీ భేటీలో ఇంట్రస్టింగ్ డిస్కషన్
- రాష్ట్రం గురించి, రాష్ట్రాభివృద్ధి గురించి ముందుగా ఆలోచించాలి
- రాష్ట్ర మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి
- అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంట పెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని చంద్రబాబు సూచన
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎంపీలు పోటీ పడి పని చేయాలి
- వైసీపీని లైట్ తీసుకోవాలి
- వారి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు



**అమరావతి, జులై 20:**

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం దిగిపోయి.. టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రోజుకో ఇష్యూ జరుగుతోంది. ఈ ఇష్యూలపై పార్లమెంట్‌లో తమ గళం వినిపించాలని వైసీపీ భావిస్తోంది. అయితే, వైసీపీని లైట్ తీసుకోవాలని టీడీపీ భావిస్తోంది. వారి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని.. రాష్ట్రం గురించి, రాష్ట్రాభివృద్ధి గురించి ముందుగా ఆలోచించాలని భావిస్తోంది. శనివారం జరిగిన టీడీపీ పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో వైసీపీపై, ఆ పార్టీ అధినేత జగన్ తీరుపై ఇంట్రస్టింగ్ డిస్కషన్ జరిగింది. ఆ డిస్కషన్ ఏంటి? టీడీపీ ఎంపీలు, ముఖ్య నేతలు వైసీపీ, జగన్ గురించి ఏమన్నారు? ఇంట్రస్టింగ్ కథనం మీకోసం.. జులై 22వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శనివారం నాడు సీఎం చంద్రబాబు నివాసంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ ఎంపీలు, మంత్రులు హాజరయ్యారు. పార్లమెంట్‌లో ఎలా వ్యవహరించాలి, రాష్ట్రానికి ఏం కోరాలి? రాష్ట్రం కోసం ఏం మాట్లాడాలి? వివిధ అంశాలపై చర్చించారు. ఇదే సమయంలో భేటీలో జగన్ అంశంపై కూడా డిస్కషన్ నడిచింది. మంత్రులు, ఎంపీలు సహా ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం జగన్ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. - మిగతా3లో

# ఢిల్లీలో తేల్చుకుందాం



- పార్లమెంట్ సమావేశాల్లో వైసీపీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు
- ఏపీలో అత్యంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయి వాటిని పార్లమెంట్‌లో ప్రస్తావించాలి.
- ఇప్పటివరకూ 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారు
- వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయి
- తప్పులు వారు చేసి తిరిగి మన పార్టీ వాళ్లమీద కేసులు పెడుతున్నారు
- రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలి

**విజయవాడ**

తాడేపల్లిలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని జగన్ నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల్లో వైసీపీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేశారు. ఏపీలో అత్యంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయని వాటిని పార్లమెంట్‌లో ప్రస్తావించాలన్నారు. ఇప్పటివరకూ 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారని.. వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయని జగన్ చెప్పారు. హత్యలు, దాడులు చేయడానికి టీడీపీ వాళ్లకి లైసెన్స్ ఇచ్చినట్టుగా ఉందన్నారు. తన సొంత పార్లమెంటు నియోజకవర్గంలో, తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేశారని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ప్లాన్‌చేసి దాడులు చేశారని జగన్ ఆరోపించారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, న్యాయవాది అయిన రెడ్డప్ప ఇంటికి వెళ్తే దాడులు చేశారని.. తప్పులు వారు చేసి తిరిగి మన పార్టీ వాళ్లమీద కేసులు పెడుతున్నారుని ఆరోపించారు. రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలన్నారు. 15 సంవత్సరాలగా వైయస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఉంది ..చంద్రబాబు ఆశించినట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కలేరని తేల్చి చెప్పారు. జరుగుతున్న ఘటనలు ప్రజల్లో మరింత ఆగ్రహానికి దారితీస్తున్నాయి.. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలన్నారు. - మిగతా3లో




# ఏపీలో ఒకేసారి 62 మంది ఐఏఎస్‌లు బదిలీ

- ఒకేసారి ఇంతమంది బదిలీ కావడం ఇదే తొలిసారి..!
- గత కొన్నిరోజులుగా కసరత్తు చేసిన సీఎం చంద్రబాబు
- జాయింట్ కలెక్టర్లు, కార్పొరేషన్ కమిషనర్లు బదిలీ
- మైనారిటీ, సంక్షేమ శాఖ కమిషనర్‌గా సీహెచ్ శ్రీధర్
- స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా ఎంవీ శేషగిరి

# చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం



- ఎక్కడా ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గాని జరగకూడదు
- అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలి
- బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రి సిబ్బందితో రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలి
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి**

ఏపీలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోవైపై రాష్ట్రంలో భారీగా వర్షాల పై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఎంత విపత్తు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడా ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గాని జరగకూడదన్నారు. అధికారులు, - మిగతా3లో



# సింగపూర్ యూనివర్సిటీలో మాస్టర్స్ పట్టా పొందిన అనా కొణిదెల

**అమరావతి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సతీమణి అనా కొణిదెల సింగపూర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. అనా కి ఇది రెండో మాస్టర్స్ డిగ్రీ. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో వైభవంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో పట్టా స్వీకరించారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానం (ఆర్ట్స్, సోషల్ సైన్సెస్) లో ఆమె ఈ మాస్టర్స్ చేశారు. - మిగతా3లో

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ జరగదు



- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన
- రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించాలంటే కేంద్ర ప్రభుత్వ సాయం అవసరం
- విశాఖ రైల్వే జోనుకు భూమి విషయంలో ఉన్న సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం

**విశాఖపట్నం:**

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ జరగదని స్పష్టం చేశారు. విశాఖ రైల్వే జోనుకు భూమి విషయంలో ఉన్న సమస్యను పరిష్కరించే - మిగతా3లో

# జగన్‌ను లైట్ తీస్కోండి..!

-మొదటిపేజీ తరువాయి

తొలుత ఏపీకి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులపై ఈ భేటీలో చర్చించారు. రాష్ట్ర మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంట పెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎంపీలు పోటీ పడి పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**జగన్‌పై ఇంట్రస్టింగ్ కామెంట్స్..**

వినుకొండ హత్య నేపథ్యంలో ఢిల్లీలో జగన్ ధర్నా చేయనున్నారన్న అంశం టీడీపీ పార్లమెంటరీ పార్టీలో ప్రస్తావనకు వచ్చింది. అయితే.. జగన్ గురించి, వైసీపీ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని పలువురు ఎంపీలు అభిప్రాయం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఒక్క క్షణం ఆలోచించే సమయాన్ని రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చిస్తే మేలు జరుగుతుందని ఓ మంత్రి అభిప్రాయపడ్డారు. వీరి అభిప్రాయాలు విన్న సీఎం చంద్రబాబు.. జగన్ వ్యవహారంపై



తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. ఢిల్లీలో జగన్ ఏం చేస్తాడో అనేది ఇప్పుడు ముఖ్యం కాదని.. మనం ఏం చేయాలనేదే ముఖ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ అంశాన్ని వదిలేసి.. రాష్ట్రం గురించి ఆలోచించాలని సూచించారు.

**మరికొన్ని అంశాలు..**

అంతకు ముందు ఈ భేటీలో.. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవలసిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై ఎంపీలకు కీలక సూచనలు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో మంత్రుల్ని కూడా ఎంపీలకు జతచేశారు సీఎం. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతా అంశాలైన అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధనపై చర్చించారు. జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద రాష్ట్రానికి మెరుగైన సాయంపై చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపైనా చర్చించారు.

# ఏపీలో ఒకేసారి 62 మంది ఐఏఎస్‌లు బదిలీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి 62 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో బదిలీలు జరగడం ఇదే తొలిసారి. ఈ 62 మంది పలువురు కలెక్టర్లు, కమిషనర్లు కూడా ఉన్నారు. ఏపీలో 62 మంది ఐఏఎస్‌లు బదిలీ ఒకేసారి ఇంతమంది బదిలీ కావడం ఇదే తొలిసారి..! గత కొన్నిరోజులుగా కసరత్తు చేసిన సీఎం చంద్రబాబు జాయింట్ కలెక్టర్లు, కార్పొరేషన్ కమిషనర్లు బదిలీ

కమిషనర్లు ఇలా..!

మైనారిటీ, సంక్షేమ శాఖ కమిషనర్‌గా సీహెచ్ శ్రీధర్
స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా ఎంవీ శేషగిరి
చేనేత శాఖ కమిషనర్‌గా రేఖారాణి
ఆరోగ్య శాఖ డైరెక్టర్‌గా చేవూరి హరికిరణ్
సెర్ప్ సీఈవో వీరపాండ్యన్ నియామకం
బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా మల్లికార్జున
సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా ప్రసన్న వెంకటేష్
భూ సర్వే, సెటిల్‌మెంట్ల డైరెక్టర్‌గా శ్రీకేష్ బాలాజీరావు
పౌర సరఫరాల శాఖ ఎండీగా గిరీషా
మార్క్‌ఫెడ్ ఎండీగా మంజీర్ జిలాని
ఇంటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా కృతికా శుక్లా
ఏపీసీపీడీసీఎల్ సీఎండీగా రవి సుభాష్
మెడికల్ సర్వీసెస్ ఎండీగా లక్ష్మీషా
మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా వేణుగోపాల్‌రెడ్డి
గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీగా రాజాబాబు
ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్‌గా నిషాంత్‌కుమార్
క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ ఎండీగా జీసీ కిషోర్‌కుమార్
అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్‌గా విజయ సునీత
హార్టికల్చర్ ఎండీగా కె శ్రీనివాసులు
సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణి
ఏపీఐఐసీ ఎండీగా అభిషిక్త్ కిషోర్
సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా ఎ. సిరి
సీఆర్డీఏ కమిషనర్‌గా రమా సుందర్‌రెడ్డి
ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ ఎండీగా కీర్తి చేకూరి
స్కిల్ డవలప్‌మెంట్ ఎండీగా గుమ్మల గణేష్‌కుమార్
జీవీఎంసీ కమిషనర్‌గా పి. సంపత్‌కుమార్
గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా బి నవ్య
విజయవాడ కార్పొరేషన్ కమిషనర్‌గా ధ్యానచంద్ర
గుంటూరు కార్పొరేషన్ కమిషనర్‌గా కె దినేష్‌కుమార్
మారిటైమ్ బోర్డ్ సీఈవోగా ప్రవీణ్ ఆదిత్య
కోనసీమ జిల్లా జాయింట్ డైరెక్టర్‌గా టి నిషాంతి
తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా నారపురెడ్డి మౌర్య
సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీగా నూపుర్ అజయ్‌కుమార్
పల్నాడు జిల్లా జేసీగా సూరజ్ ధనుంజయ్
గిరిజన సంక్షేమ శాఖ ఎండీగా కల్పనా కుమారి
రాజమహేంద్రవరం కార్పొరేషన్ కమిషనర్‌గా కేతన్ గార్గ్
కడప మున్సిపల్ కమిషనర్‌గా తేజ్ భరత్
ఐటీడీఏ కేఆర్‌పురం ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా డి హరిత
సీఆర్డీఏ అదనపు కమిషనర్‌గా జి. సూర్యసాయి ప్రవీన్‌చంద్
కాకినాడ కార్పొరేషన్ కమిషనర్‌గా భావన
పంచాయతీరాజ్ డైరెక్టర్‌గా వీఆర్కే తేజ

**కలెక్టర్లు.. జాయింట్ కలెక్టర్లు ఇలా..!**

తూర్పు గోదావరి జిల్లా జేసీగా హిమాన్షు కౌషిక్
గుంటూరు జిల్లా జేసీగా భార్గవ్ తేజ
కాకినాడ జిల్లా జేసీగా ఆర్ గోవిందరావు
శ్రీకాకుళం జేసీగా అహ్మద్ ఖాన్
కడప జేసీగా అతిథిసింగ్
ఏలూరు జేసీగా ధాత్రిరెడ్డి
అన్నమయ్య జిల్లా జేసీగా ఆదర్శ్ రాజేంద్రన్
అల్లూరి జిల్లా జేసీగా అభిషేక్‌గౌడ
మదనపల్లి సబ్ కలెక్టర్‌గా మేఘా స్వరూప్
రాజంపేట సబ్ కలెక్టర్‌గా వైకూం దేవి

# కలకలం రేపుతున్న రాజకీయదాడులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు, హింసాత్మక ఘటనలు అధికారంలోకి వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో చర్చ జరిగడానికి కారణం అవుతున్నాయి. గత నెలలో కనీవిని ఎరుగని మెజార్టీతో అసెంబ్లీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. నెల రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా చెదురుమదురు ఘటనలు జరిగినా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ ఖండిస్తున్నారు. చంద్రబాబు నాయకుల్ని పదేపదే హెచ్చరిస్తున్నారు రౌడీయిజం, గుండాయిజాన్ని సహించేది లేదని, నాయకులు సంయమనం పాటించాలని కొత్త ప్రభుత్వాన్నిముందుకు తీసుకు వెళ్లేందుకు సహకరించాలని కోరుతున్నారు. పార్టీ అధినేతలు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా దాడులు, హింసాత్మక ఘటనలకు మాత్రం అడ్డు పడటం లేదు. బుధవారం రాత్రి వినుకొండలో వైసీపీ సానుభూతిపరుడైన యువకుడిని ప్రత్యర్థి దారుణంగా నరికి చంపడం తీవ్ర సంచలనం సృష్టించింది. గత నెల రోజులుగా అధికార పార్టీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు పెద్దగా ప్రచారం లభించకపోయినా బుధవారం జరిగిన యువకుడి దారుణ హత్య అందరిని ఉలిక్కి పడేలా చేసింది. పల్నాడు జిల్లా ఎస్పీని బదిలీ చేసిన రోజుల వ్యవధిలో పల్నాడులో జరిగిన హత్య, వైసీపీకి రాజకీయంగా ఊపిరి పోసింది. నడిరోడ్డుపై జరిగిన హత్యపై పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. గురువారం ఉదయంలోపు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వీడియోలు వైరల్‌గా మారాయి. టీడీపీ జరుగుతున్న నష్టాన్ని గుర్తించేలోపు వినుకొండ యువకుడి హత్య ఘటన వైరల్ అయిపోయింది. టీడీపీ నేతలు హత్యకు పాల్పడిన జిలానీ తమ పార్టీకి చెందిన వాడు కాదని, ఇద్దరి మధ్య పాతకక్షలతో ఘటన జరిగిందని చెప్పుకునే ప్రయత్నం చేసినా ఉపయోగం లేకుండా పోయింది. ఏపీలో ఘోర పరాజయం తర్వాత అసెంబ్లీలో అడుగు పెట్టడానికి కూడా వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆసక్తి చూపలేదు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత బెంగుళూరు వెళ్లిపోయారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఉండటానికే జగన్ బెంగుళూరు వెళ్లిపోయారని టీడీపీ నేతలు విమర్శించారు. వినుకొండలో రషీద్ హత్య తర్వాత జగన్ వెంటనే విజయవాడ వచ్చారు. బుధవారం రాత్రి వినుకొండలో రషీద్



అనే యువకుడిని షేక్ జిలానీ అనే మరో యువకుడు హత్య చేశాడు. వీళ్లిద్దరూ ఒకప్పుడు స్నేహితులే. వైసీపీలో ఉండేవారు. వినుకొండలో రౌడీగా చలామణీ అవుతున్న పీఎస్ ఖాన్ ముఠాలో రషీద్, జిలానీ సభ్యులుగా ఉండేవారు. తర్వాత . వీరి మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. 2022 తొలి ఏకాదశి రోజున వినుకొండలో జరిగే కొండ తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఖాన్ ఓ లాడ్జిలో నిర్వహించిన పార్టీలో జిలానీ బీర్ బాటిళ్లతో దాడి చేయడంతో ఒక యువకుడు గాయపడ్డాడు. ఈ ఘటనలో ఖాన్.. రషీద్ కు మద్దతుగా నిలిచాడు. జిలానీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆ తర్వాత రషీద్, ఖాన్ గ్యాంగ్‌లో మరి కొందరు గత ఏడాది జూలైలో జిలానీ ఇంటిపై దాడి చేశారు. జిలానీ ఇంట్లో లేకపోవడంతో అతని అన్న జానీపై దాడి చేసి గాయపరిచారు. ఇంట్లో వస్తువులను ధ్వంసం చేశారు. ఇంటి ముందు వాహనాన్ని కూడా తగలపెట్టారు. ఎమ్మెల్యే బొల్లా కారణంగా పోలీసులు జిలానీ కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు పట్టించుకోలేదు. యువకుడిపై దాడి కేసులో జిలానీపై హత్యాయత్నం కేసు పెట్టి జైలుకు పంపారు. దీంతో గత ఏడాది అతని టీడీపీ గూటికి చేరాడు. అదను చూసి హత్యకు పాల్పడ్డాడు. తన ఇంటిపై రషీద్ దాడి చేసిన రోజే ప్రత్యర్థిని మట్టుబెట్టాడు. జిలానీ, రషీద్‌ల మధ్య ఉన్న వ్యక్తిగత శతృత్వాలకు రాజకీయాలు అండగా నిలవడతంతో అవి కాస్త హత్యలకు తెగించేలా ప్రోత్సహించాయి. వినుకొండలో హత్య తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదలను కూడా వాయిదా వేసుకున్నారు. గురువారం శాంతిభద్రతలపై సచివాలయంలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాల్సి ఉంది. అదే సమయంలో వినుకొండ హత్య తీవ్ర సంచలనం సృష్టించడంతో ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. వచ్చే వారం మొదలయ్యే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని విడుదల చేయాలని నిర్ణయించారు. వినుకొండలో జరిగిన హత్యపై వైసీపీ అధ్యక్షుడు ప్రధానికి లేఖరాశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి, ఆ వెంటనే.. ఈ ఎన్నికల్లో తమను సమర్థించని, తమకు ఓటు వేయని వారిని లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా మా పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులను వేధించడమే పనిగా పెట్టుకుంది. తమ కార్యకర్తల్ని కొట్టడం, చంపడం, దారుణంగా వేధించి భయానక పరిస్థితులు సృష్టించడం వంటివన్నీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు. ఇళ్లు, భవనాలు కూల్చేస్తున్నారు. వ్యాపార సంస్థలపైనా దాడులు చేస్తున్నారు. పట్టపగలు యథేచ్ఛగా కొనసాగుతున్న ఈ ఘటనలు రాష్ట్రంలో ఒక భయానక పరిస్థితి నెలకొనేలా చేస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. శుక్రవారం హత్యకు గురైన రషీద్‌ను పరామర్శించేందుకు వినుకొండ వెళ్లారు. పార్టీలు మారినా పాలనలో మార్పు రాకపోవడంపై ఏపీ ప్రజల్లో నిర్లిప్తత ఏర్పడింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే రాజకీయ వాతావరణం హింసాత్మకం తయారవడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రస్తుతం సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో చాలామంది సేవల్ని ప్రభుత్వం వాడుకునే పరిస్థితులు లేవు. గతంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారనే కారణాలతో వారిని పూర్తిగా పక్కన పెట్టేశారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి బోలెడు సవాళ్లు ఉన్నాయి. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఓ వైపు ఎన్నికల హామీల అమలుపై పైసపైస కూడబెట్టుకుంటోంది. ఈ క్రమంలో రాజకీయంగా ప్రత్యర్థులు బలపడేలా జరుగుతున్న ఘటనలు, వాటిని కనీసం ఖండించలేని వాతావరణం రాష్ట్ర ప్రజల్ని అయోమయంలో పడేస్తున్నాయి. పార్టీలు, ప్రభుత్వాలు మారినా ఏపీ తలరాత మారదనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## ఢిల్లీలో తేల్చుకుందాం

-మొదటిపేజీ తరువాయి



చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికలు పంపాలని సూచించారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదని.. అసెంబ్లీ సమావేశాల్లో తానూ నిరసన తెలుపుతానన్నారు. మంగళవారం నాటికి ఢిల్లీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్యమైన నాయకులు వస్తారని..బుధవారం నాడు నిరసన తెలుపుదామన్నారు. రాష్ట్రంలో జరిగిన దారుణాలన్నింటినీ కూడా దేశ ప్రజలకు చూపుదామని భరోసా ఇచ్చారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైయస్ఆర్‌సీపీ ఎంపీలతో పార్టీ అధ్యక్షులు ఏఎబతీజీణజీని గారు సమావేశం. జూతిఇ.బిలితిబిబివతీ.ఇనీఎ/ని6తీతిళిఃఇట0ః ఈ విషయంలో మనతో కలిసి వచ్చే పార్టీలను కూడా కలుపుకుపోవాలని.. జగన్ పార్టీ ఎంపీలకు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రుల పాయింట్‌మెంట్లను కోరానన్నారు. అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీమీద దాడులు చేయడం అనేది ధర్మమా అని జగన్ ప్రశఅనించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదు .. ప్రజాస్వామ్యం మనుగడకు పెద్ద దెబ్బగా భావించాలన్నారు. ఢిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమానికి సంబంధించి ఒక్కో ఎంపీకి, ఒక్కో బాధ్యత అప్పగించాలని వైఎస్ జగన్ ఆదేశిచారు. ఎంపీలంతా ఢిల్లీకి వెళ్లి వెంటనే ఈకార్యక్రమంలో నిమగ్నం కావాలని ఆదేశిచాంచారు. రాష్ట్రంలో వైయస్సార్‌సీపీకి లక్షల మంది కార్యకర్తలు ఉన్నారు.. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ఎంపీలకు జగన్ తేల్చి చెప్పారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ జరగదు



-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ సరిగా లేదనే విషయానికే కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కేంద్ర బడ్జెట్ ఏపీకి న్యాయం జరిగేలా ఉంటుందని చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించాలంటే కేంద్ర ప్రభుత్వ సాయం అవసరమని అన్నారు. ఎంపీలకు కొన్ని కొన్ని శాఖలు కేటాయించారని గుర్తుచేశారు. వివిధ స్కీంల వచ్చే కింద కేంద్ర నిధులను ఏపీకి రప్పించే ప్రయత్నం చేస్తామని వివరించారు. గత ఐదేళ్లల్లో కేంద్ర నిధుల్లోనూ అవకతవకలు జరిగాయని కేంద్ర మంత్రులే స్వయంగా సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారని చెప్పారు. కేంద్ర పథకాలకు రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్లు ఇస్తామని ప్రకటించారు.

ఏపీలో వెనుకబడిన జిల్లాలు ఉన్న క్రమంలో రాష్ట్రం ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ విషయంలో వెసులుబాటు కల్పించమని కేంద్రాన్ని కోరతామని, కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నామన్నారు. ఈరోజు ఉదయం 3 గంటల నుంచి మైక్రోసాఫ్ట్ ఎర్రర్ సమస్య తొలిగిపోయిందని తెలిపారు. విమాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మాన్యువల్ పద్ధతిలో బోర్డింగ్ పాస్‌లు ఇష్యు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు నుంచి విమానాలన్నీ ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారమే నడుస్తున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని ఆదేశించారు. బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రి సిబ్బందితో రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో తుఫాన్ రక్షిత భవనాలను సిద్ధం చేసుకుని అవసరమైన బోట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. పాము కాటు,విష జ్వరాలు, డయారియా వంటి వాటితో పాటు అన్ని రకాల మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

పడవలు, వలలు ఇతర పనిముట్లు భద్రపరుచుకోవడంతో పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా మత్స్యశాఖ అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాధిగ్రస్తులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏటి గట్ల పటిష్టతకు ఇసుక బస్తాలు, సర్వే బాదులు సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

## సింగపూర్ యూనివర్సిటీలో మాస్టర్స్ పట్టా పొందిన అనా కొణిదెల

-మొదటిపేజీ తరువాయి

మాస్టర్స్ పట్టా పొందినందుకు సతీమణికి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. అనా కొణిదెల రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో చదివారు. అక్కడ ఓరియంటల్ స్టడీస్ లో హానర్స్ పట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికిగాను తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయిలాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్ట్ గా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో ఉండగానే మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో అనా మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు.

## ఆరోపణలు ఉన్నవారికే వీసీ పదవులు విద్యాశాఖలో ఏం జరుగుతోంది

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు గడుస్తోంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్లు పదవుల నుంచి తప్పుకున్నారు. ఏయూ, నాగార్జున వంటి విశ్వవిద్యాలయాల్లో ఉద్రిక్త పరిస్థితులు కూడా నెలకొన్నాయి. కొన్ని చోట్ల ఒత్తిళ్ల నడుమ వీసీలు పదవుల నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలకు ఇంచార్జి వైస్‌ఛాన్సలర్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 17 యూనివర్శిటీలకు ఇంచార్జి వీసీలను నియమించారు. ఈ క్రమంలా కొన్ని నియామకాలపై రగడ మొదలైంది. వీసీలకు బాధ్యతలు అప్పగించే క్రమంలో ఆ శాఖ మంత్రిని కొందరు తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం, గుంటూరులోని ఆచార్య నాగార్జునా విశ్వ విద్యాలయం, రాయలసీమ వర్శిటీల్లో నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.

విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయ ఇంచార్జి బాధ్యతలను శశి భూషణరావుకు అప్పగించడంపై నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి ఆత్మే వర్శిటీని పాలించినట్లుగానే ఉంటుందనే ఆరోపణలు ఉన్నాయి. ఆచార్య జి. శశిభూషణరావు ఏ.యూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ గా ఉన్నారు. మాజీ వీసీ ఆచార్య పీవిజిడి. ప్రసాద్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందా?రు2014-19 మధ్యకాలంలో ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు అండదండలతో శశిభూషణరావు ఏయూ పాలకమండలి సభ్యుడిగా వ్యవహరించారు.

# స్పా సెంటర్లపై దాడులు

## పోలీసుల అదుపులో పలువురు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20) జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో ఏక కాలంలో ఒంగోలులోని 17 స్పా సెంటర్ల పై శనివారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒంగోలు వన్ (తరువాయి 4లో...)



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మహిళలు, పిల్లలపై దాడులు ఉపేక్షించేది లేదు

## అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు

## జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు పెద్దపీట

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 20)

ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలు పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలకు వెళ్లిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సత్వరం ఒక బాధితురాలికి న్యాయం చేకూర్చారు. బాధితురాలు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఎస్పీ ఒంగోలులోని ఉమన్ పోలీస్ స్టేషన్ని తనిఖీ చేసేందుకు వెళ్లి అక్కడి ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న క్రమంలో ఒంగోలుకు చెందిన బాధితురాలు ఒక ఆకతాయి తన కుమార్తెతో (10సం) అసభ్యకరంగా ప్రవర్తించగా మరొక వ్యక్తి తన భర్త పై దాడి చేసి పారిపోయినట్లు ఎస్పీ దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో జిల్లా ఎస్పీ సదరు ఫిర్యాదును సావధానంగా విని వెంటనే సీసీఎస్ పోలీసులను రంగంలోకి దించారు. వారు తక్షణ దర్యాప్తు చేసి గాలింపు చర్యలు చేపట్టి స్వల్పకాల వ్యవధిలోనే ఒంగోలులోని వంటవారి కాలనీకి చెందిన మిట్ట అనిల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు ఫిర్యాదుపై ఒంగోలు టూ టౌన్ పోలీస్ అధికారులు కేసు నమోదు చేసారు. గతంలో సదరు వ్యక్తి ఒంగోలు వన్ టౌన్ పీఎస్ లో చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిగా ఉన్నాడు. అతనిపై రౌడీ షీట్ తెరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా మహిళలు, పిల్లలుపై అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు వారిపై నేరాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ స్వయంగా స్పందించి సత్వరమే తమకు న్యాయం జరిగేలా చేసిన జిల్లా ఎస్పీకి, పోలీసులకు బాధితురాలు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి




## తక్షణమే వరద బాధితులు అదుపుకోవాలి

## ముంపు మండలాల్లో సిపిఐ బృందం పర్యటనలు

## రాష్ట్ర విభజన చట్టం హామీలు సాధించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)


రాష్ట్రంలో శాంతిభద్రతలు ఆందోళనకరంగా ఉన్నాయని తక్షణమే ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని, అదేవిధంగా వరదలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ప్రకాశం జిల్లా సిపిఐ సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఆందోళనకరంగా ఉన్నాయి అన్నారు. పుంగనూరులో వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి పై దాడి, సరికాదని గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులు ప్రస్తుతం టిడిపి చేస్తే వైసీపీకి టిడిపికి తేడా ఏమిటి అని ప్రశ్నించారు. పుంగనూరు లాంటి ఘటనలు మళ్లీ రాష్ట్రంలో చోటు చేసుకోకుండా ముఖ్యమంత్రి స్పందించాలని సూచించారు. కక్ష సాధింపు రాజకీయాలు పక్కనపెట్టి రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు తో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. వరదలకు దెబ్బతిన్న రైతులకు రైతు భరోసా కింద 20 వేల రూపాయలు అందచేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సిపిఐ ప్రతినిధి బృందాలు పర్యటించి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. వరద బాధితులకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలు బాగలేవని ఇప్పటికే 14 లక్షల కోట్లు రాష్ట్రం అప్పుల ఊబిలో కూలిపోయింది అన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను రాష్ట్ర ప్రభుత్వం సాధించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే,పదే ఢిల్లీ వెళ్లి తాత్కాలిక ప్రయోజనాలు లబ్ధి పొందడం కాకుండా ,రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ సాధించాలని కోరారు. గడచిన 10 సంవత్సరాలలో ఎన్డీఏ, వైకాపా ప్రభుత్వాలు రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నిలబడటానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు కీలకంగా మారి నేపథ్యంలో విభజన హామీలను సాధించాల్సిన బాధ్యత కూడా తెలుగుదేశం, జనసేన పార్టీపై ఉందన్నారు. వైకాపా సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పై వచ్చిన ఆరోపణలను నిరూపించుకోకుండా మీడియా సంస్థలను విలేకరులను దుర్భాషలాడటం మంచి పద్ధతి కాదన్నారు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 25 కి (తరువాయి 4లో...)

# జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం విజయవాడలో రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిపిన సమావేశం సందర్భంగా ప్రకాశం జిల్లాలోని కొన్ని ముఖ్య సమస్యలను తెలియజేసి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథక నిధులతో ఎంపీ, పంచాయితీ, శాసనసభ్యుల మొదలగు నిధులతో కలిపి పనులు చేపట్టేందుకు మరిన్ని జాతీయ ఉపాధి హామీ నిధులు రాబట్టడం, ప్రకాశం జిల్లాలో రోడ్లనిర్మాణానికి సెంట్రల్ రోడ్డు నిధులు రాబట్టడం, రాష్ట్ర ఆర్అండ్బి రోడ్లను నేషనల్ హైవే రోడ్లుగా మార్చడం , సింగరాయకొండ వద్ద ఎమర్జన్సీ విమాన లాండింగ్ పనులు పూర్తికి నిధులు కోరడం, ఒంగోలు పార్లమెంటు పరిధిలో రాచర్ల, దర్శి, కొండపిలో మూడు కేంద్రీయ విద్యాలయాలు, కంభంలో నవోదయ విద్యాలయాన్ని మంజూరు కోరడం, ప్రకాశం తదితర జిల్లాలకు 13 మెడికల్ కాలేజీలు మంజూరు కోరడం, గిద్దలూరులో సైనిక్ స్కూలు మంజూరు కోరడం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రోడ్లు, వంతెనల నిర్మాణానికి నిధులు, దొనకొండలో వి.యల్.ఆఫ్. నావల్ స్టేషన్, ఆర్మీ లాబ్ మరియు ఏవియేషన్ అకాడమీ, ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు, ప్రకాశం జిల్లాలో పేపర్ మిల్లు ఏర్పాటు, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను సత్వర పూర్తికి నిధులు, ప్రకాశం జిల్లాలో మంజూరైన 4 రైల్ ఓవర్, ఒక రైల్ అండర్ వంతెనల సత్వర పూర్తికి చర్యలు తీసుకోవాలని కోరారు.

వీటితో పాటు వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తికి, మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటు, కనిగిరిలో ట్రిపుల్ టి కాలేజి మంజూరుకు, పెదచెర్లోపల్లి మండలంలో తయారీ జోన్ ఏర్పాటుకు 18,859 కోట్లు మంజూరు, ఒంగోలు పట్టణానికి అండర్ గ్రౌండ్ వాటర్ సిస్టం, శిల్పారామం, పెద్ద స్టేడియం మంజూరు, ప్రకాశం జిల్లాలో జంతు ప్రదర్శనశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తప్పక కృషి చేసి ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## విద్యుత్‌శాఖ అధికారులతో

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 20)

అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు. ఏపీఈపీడీసీఎల్ అధికారులతో అమరావతి నుంచి వర్చువల్‌గా శనివారం మంత్రి సమీక్షించారు. వర్ష ప్రభావిత జిల్లాల అధికారులతో మాట్లాడి పరిస్థితులను మంత్రి గొట్టిపాటి అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు, సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బంది సమాయత్తం కావాలన్న మంత్రి సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లంక గ్రామాల ప్రజలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాలు, వరదలతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ స్థంభాలు, వృక్షాలు నెలకొరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రారంభించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. మంత్రి ఆదేశాలతో వరదలో చిక్కుకున్న ఏలూరు జిల్లా మాదేపల్లి గ్రామస్థులను సురక్షిత ప్రాంతానికి అధికారులు తరలించారు.

# ఐజిలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20) ప్రకాశం జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్ శనివారం గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్‌లను మర్యాదపూర్వకంగా వారి వారి కార్యాలయాల్లో కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





# స్పా సెంటర్లపై దాడులు



టౌన్, టుటౌన్, తాలూకా పోలీసులు పాల్గొన్నారు. నగరంలోని స్పా, మసాజ్ సెంటర్లల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించారు. కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. స్పా, మసాజ్ సెంటర్లలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఒంగోలు డిఎస్పి, వన్ టౌన్, టుటౌన్, తాలూకా, టంగుటూరు, చీమకుర్తి సీఐలతో పాటు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి

నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. భూ సంస్కరణలు చట్టాలు, బ్యాంకులు జాతీయకరణ, పెత్తనం దారులకు వ్యతిరేకంగా సిపిఐ చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిం చడంతో పాటు, పార్టీ బలోపేతానికి వాడ, వాడలా పార్టీ శత దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, సిపిఐ నగర్ కార్యదర్శి పివిఆర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణల్లో వాస్తవం లేదు

## టీడీపీ పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 20)**

పొదిలిలో శుక్రవారం సాయంత్రం షేక్ మునీర్ బాషా తన తల్లి షేక్ ఖమరున్నిసా బేగం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పొదిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు ముల్లా ఖుద్దుస్ వారి పిల్లలు, వారి వర్గం కలిసి తమ మీద దాడి చేసారని ముల్లా ఖుద్దుస్ వాళ్ళ పిల్లలు నుండి వారి వర్గం నుండి తమకు ప్రాణహాని ఉందని, అకారణంగా తమ పై దాడులు చేస్తూ చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని షేక్ మునీర్ బాషా అతని తల్లి ఖమరున్నిసా బేగం ఆరోపణలు చేశారు.

వారి వ్యాఖ్యలపై టీడీపీ పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ స్పందించారు. శనివారం సాయంత్రం ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమపై చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవమని, తాము తమ కుటంబం చేతనైనంత వరకు అందరికీ మేలు చేస్తామే కాని ఎవరికి హాని చేయలేదన్నారు. మునీర్ భాష వారి వర్గం వారు తమ వారి పై చేసిన దాడులను వీడియో, ఫొటోల రూపంలో చూపిస్తూ మునీర్ భాష వాళ్ళు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. అంతే కాకుండా షేక్ మునీర్ బాషా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి, దౌర్జన్యంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ ఆవేదన మీడియా ముందు ఆధారాలతో వీడియోలతో తెలియచేయడం గమనార్హం. ఈ విషయం పై త్వరలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని ప్రజాదర్బర్‌లో కలిసి విన్నావిస్తామని, హోమ్ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి కూడా తీసుకెళ్ళనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖుద్దుస్, వారి కుటుంబసభ్యులు, భాదితులు పాల్గొన్నారు.

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

గత రెండురోజులుగా పట్టణంలో ముస్లిం యువకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కేసులు పెట్టుకున్న విషయం తెలుసుకున్న దర్శి డీఎస్పీ అశోకవర్ధన్‌రెడ్డి శనివారం పొదిలి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. జరుగుతున్న విషయాల్లో వాస్తవ పరిస్థితులను ఎస్ఐ కోటయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇరు వర్గాలకు చెందిన వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని సమస్యను సున్నితంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కాదని ఇష్టారీతిన ఒకరి పై ఒకరు దాడులు చేసుకుంటూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పార్టీలకు అతీతంగా చట్టపరమైన చర్యలు ఉంటాయన ఆయన హెచ్చరించారు. మీ ఇరువర్గాల నుండి ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇరువర్గాలకు చెందిన 20 మంది ని బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



# వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర హోం మంత్రి అనిత



**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, జులై 20)**

తిరుమల శ్రీవారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. తొలుత అర్చకులు రంగ నాయక మండలం నందు ఆశీర్వచనాలు అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అన్ని అనుమతులు ఉన్న లారీని పోలీస్ స్టేషన్‌కు ఎందుకు తరలించారు

**అక్రమం జరిగి ఉంటే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాపీ ఇవ్వండి**

**పోలీసుల తీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా**

**చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీ నర్సారెడ్డి**







**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 20)**

చేజర్ల మండలంలోని మడపల్లి ఎర్రబెల్లి సర్వే నెంబర్లో గల పట్టా పొలంలో యజమాని అగ్రిమెంట్ ఇచ్చాడని, వాటికి సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయని జామాయిల్ కర్రని లోడు చేసుకొని కడప జిల్లా బద్వేల్ ఫ్యాక్టరీలో అన్లోడ్ చేస్తుండగా చేజర్ల పోలీసులు 19వ తేదీ ఉదయం లోడ్ లారీని చేజర్ల పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఇప్పటివరకు ఎటువంటి కేసు నమోదు చేయకుండా లారీని వారి స్వాధీనంలో పెట్టుకున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి తెలిపారు. పోలీసులను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పడం లేదని ఆయన ఆరోపించారు. అక్రమం జరిగి ఉంటే తన లారీ మీద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వవలసిందిగా కోరితే పోలీసులు సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోతున్నామని ఆయన తెలిపారు. స్థానిక పోలీసులను వివరణ అడిగితే ఎస్ఐ బందోబస్తులో ఉన్నారని, ఆయన వచ్చిన తర్వాత వివరాలు తెలుపుతామని చెప్తున్నారని ఆయన ఆరోపించారు.

# పాకాల గ్రామానికి వెళ్లే రైల్వే గేటు మూసివేత

**28వ తేదీ వరకు అత్యవసర మరమతులు**

**సోమరాజుపల్లి రైల్వే గేట్ ద్వారా రాకపోకలు కొనసాగింపు**

**ప్రజలకు సూచించిన రైల్వే అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 20)**

దక్షిణ మధ్య రైల్వే అధికారుల ఆదేశాల మేరకు సింగరాయకొండ పట్టణం నుంచి పాకల గ్రామానికి వెళ్లే రైల్వే గేట్ ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు రైల్వే గేటుని రెండు పక్కల పూర్తిగా క్లోజ్ చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి వాహనదారుడు ప్రజలు తప్పనిసరిగా గమనించి సోమరాజు పల్లి రైల్వే గేటు ద్వారా వారి రాకపోకలు స్వేచ్ఛగా కొనసాగించ్చవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాలను గమనించి తూచా తప్పకుండా పాటించాలన్నారు. పాకల రైల్వే గేటు ప్రాంగణం వద్ద అత్యవసర మరమ్మతులు చేయాల్సిన కారణం ఉన్నందు వల్ల ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని సింగరాయకొండ రైల్వే అధికారులు తెలియజేయడంతో దక్షిణ మధ్య రైల్వే అధికారుల ఆదేశాల మేరకు పాకల రైల్వే గేటు రెండు పక్కల ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు గేట్లు పూర్తిగా క్లోజ్ చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే పాకల రైల్వే గేట్ రెండు పక్కల ఓపెన్ చేస్తామని రైల్వే అధికారులు ప్రజలకు తెలిపారు.



# ఎంపి వేమిరెడ్డికి ఆహ్వానం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)**

ఈ నెల 24న ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా రేషన్ డీలర్స్ ఫెడరేషన్ వార్షిక సదస్సుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆల్ ఇండియా రేషన్ డీలర్స్ ఫెడరేషన్ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఎస్.ఎస్ గిరిజరావు, సిద్దు సుబ్బారెడ్డితో కలిసి సాదరంగా ఆహ్వానించారు.

# మిద్దింట్లో మంటలు...

## కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)**

మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామంలో శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మిద్దింట్లో అనూహ్యంగా అగ్ని ప్రమాదం జరిగింది. కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఇంట్లో కరెంటు మీటర్, మిక్సీ, పరుపు, మంచం, టీవీ కాలిపోయాయన్నారు. చుట్టుపక్కల వాళ్ళు వచ్చి నీళ్ళు పోసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇంటి లోపల మంటలు, పొగతో నల్లగా మారిపోయింది. దీంతో నారాయణస్కూల్ బస్సు డ్రైవర్ చిట్టేటి చంద్రమోహన్, అనసూయమ్మ దంపతులు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని నారాయణ బస్సు డ్రైవర్ అధికారులకు మొరపెట్టుకున్నారు.

# దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఆంజనేయస్వామి ఆలయం విలీనం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 20)**

గిద్దలూరు పట్టణంలోని రేడియో బావి సెంటర్ వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వుల మేరకు సింగిల్ ట్రస్ట్‌గా కొనసాగుతున్న పాలుగుళ్ల అనసూయమ్మ నుంచి గిద్దలూరు గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు అస్యూమ్ చేశారు. రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు, ఇతర కార్యనిర్వహణ అధికారులు మరియు ఆలయ అర్చక స్వామి సమక్షంలో ఆలయంలోని విలువైన వస్తువులకు పంచనామా నిర్వహించారు. ఇప్పటి నుంచి ఆలయ పరిపాలన విధులు కార్యనిర్వహణాధికారి పరిధిలో ఉంటాయని ఆలయ అభివృధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు.

# బారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)**

బారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జిల్లా మైనార్టీ నేత సమీ హుస్సేన్, టీడీపీ నాయకులు నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# దేశం ప్రమాదంలో ఉంది

## జాతీయ, ప్రాంతీయ పార్టీలు కార్పోరేట్ తొత్తులు

## పేదలకు అండగా కమ్యూనిస్టులు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)

దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల అందరం కలిసి, మెలసి ఉంటున్నామని అలాంటి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేసి కులాలు, మతాలు, మధ్య చిచ్చుపెట్టి, హిందూ మతోన్మాదాన్ని పెంచి పోషించే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కులాలు -మతాలు ప్రాంతాల- మధ్య చిచ్చు పెట్టి, బిజెపి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. దీన్ని గుర్తించిన ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి బలాన్ని 62 సీట్లు కు తగ్గించారని అన్నారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, ప్రాంతీయ పార్టీల మద్దతుతో మూడోసారి మోదీ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ ,ఎన్డీఏ కూటమిలో కలవకపోతే దేశ రాజకీయాలు మరోలా వుండేవని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కేవలం అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భయపడే ఎన్డీఏలో చేరారని తెలిపారు. మోదీ ఇప్పటికే దేశ సంపదను ఆదాని ? అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు దోశ పెట్టారని ఆవేదనతో చేశారు. జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు కేవలం కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడతయే తప్ప పేద, బడుగు, బలహీన వర్గాలు, ఉద్యోగ ,కార్మిక ,వర్గానికి అండగా ఉండవని పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనని తెలిపారు. దేశంలో మొట్టమొదట రాజకీయ పార్టీ కాంగ్రెస్ ,అయితే ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టులు పాత్ర స్ఫూర్తిదాయకం తెలిపారు. బీజేపీ నేతలు స్వతంత్ర పోరాట ఉద్యమ నేతలుగా వారు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. 1952లో మొట్టమొదటి సారీ పార్లమెంట్ ఎన్నికలు జరిగితే సిపిఐ కి చెందిన రావి నారాయణరెడ్డి నెహ్రూ కన్నా అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పట్లో నెహ్రూ కూడా పార్లమెంట్లో మొదటి వ్యక్తిగా అడుగుపెట్టె అర్హత రావి నారాయణరెడ్డికి ఉందని గుర్తించి పార్లమెంట్లో రావి నారాయణరెడ్డి ముందు అడుగు పెట్టారని తెలిపారు. దేశ రాజకీయాల్లో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని గర్వంగా చెప్పవచ్చునని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు ఎలా ఉన్నా కమ్యూనిస్టులుగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంపై 14 లక్షల కోట్లు అప్పు ఉందన్నారు. గత వైసిపి పాలనలో మద్యం ,ప్రభుత్వ భూములు, ప్రభుత్వం వాణిజ్య సంస్థలపై జగన్మోహన్ రెడ్డి వేల కోట్ల రూపాయలు అప్పులు చేశారని గుర్తు చేశారు. ఆగస్టు 1 న ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వాలన్న, వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలన్న ,అప్పు చేయక తప్పని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న, పక్క రాష్ట్రాలతో పోటీ పడాలన్న, రాష్ట్ర విభజన హామీలు సాధించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాలపై ఎన్డీఏ ప్రభుత్వంతో పోరాడి మరీ మన హక్కులను మనం సాధించుకోవాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలకు తావు లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, చేయకుండా రాష్ట్ర ప్రజల కోసం ప్రస్తుత ప్రభుత్వం పని చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీగా తమ పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు . సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ శత జయంతి ఉత్సవాలను వాడ,వాడలా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభావం తగ్గుతుందని అన్నారు .బిజెపికి 62 మంది ఎంపీల బలం తగ్గిందన్నారు. రాజ్యసభలోను బిజెపికి బలం లేదని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఇండియా కూటమి సమన్వయంతో వ్యవహరించి ఉంటే ఫలితాలు మరో రకంగా ఉండేయని తెలిపారు .చట్టసభల్లో వామపక్షాలు బలం తగ్గటం



రాష్ట్రంలో అవకాశాలు లేకపోవడంతో ప్రజల సమస్యలను ప్రస్తావించే వారి లేకపోవడం బాధాకరమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్రలో చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు .మళ్లీ పార్టీ పూర్వభవానికి ప్రతి కార్యకర్త, నాయకులు, దృష్టి పెట్టాలని, ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు వచ్చినప్పటికీ ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వైఫల్యాలు విద్వేష, రాజకీయాలను ఎండ కట్టేందుకు వామపక్షాలతో పాటు, లౌకిక పార్టీలు సమయతనవుతున్నాయని తెలిపారు, 10 ఏళ్లగా ఎన్డీఏ



ప్రభుత్వం పేద వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు, మరోపక్క దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు, సిపిఐ శత జయంతి ఉత్సవాలు జరగబోతున్న నేపథ్యంలో మన త్యాగాలు, మన పోరాటాలను, ప్రజలకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. సిపిఐ పోరాటపలితంగా సాధించుకున్న ప్రభుత్వ సంస్థలను, వ్యవస్థలు మోదీ ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుందని ఆవేదనతో చేశారు, పార్టీ శ్రేణులు బలహీనతలు వదిలి, బలాన్ని రెట్టింప చేసుకొని పార్టీ శాఖలు, ప్రజాసంఘాలు, మరింత బలోపేతం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా బలంతోనే ప్రజా సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్త నుండి పై స్థాయి నాయకుల వరకు ప్రజల్లోకి వెళ్లి పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు కోరారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దీనిపై పోరాటానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జిల్లాలో తాగు, సాగునీరు ప్రజలకు అందాలని జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ స్థానిక సమస్యలపై పార్టీ నాయకులు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న )సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, అందే నాసరయ్య, సిపిఐ నగర్ కార్యదర్శి పివిఆర్ చౌదరి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి విజయ, తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ ఫోటో ఏర్పాటు చేయాలి

### డిప్యూటీ సీఎంకు వినతి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 20)

ప్రతి అన్న క్యాంటీన్లో డొక్కా సీతమ్మ చిత్రపటం ఉండేలాగా ఏర్పాటు చేస్తే అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి డొక్కా సీతమ్మ గారి దాతృత్వం, ఆమె చేసిన అన్నదాన కార్యక్రమం గురించి ప్రతి ఒక్కరికి తెలుస్తుందని గిద్దలూరు నియోజక వర్గం ప్రకాశం జిల్లా శివపురం మురళీకృష్ణ ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి ఒక ప్రకటనలో విన్నవించుకున్నారు. డొక్కా సీతమ్మ చిత్రపటం ఏర్పాటు చేయడానికి మీ వంతు సహకారం చేయాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మీరు ఆంధ్ర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా ఉన్నందుకు ఎంతో గర్వపడుతున్నామని, మీ నోటి వెంట డొక్కా సీతమ్మ దాతృత్వం గురించి రావటం మాకు ఎంతో సంతోషదాయకమన్నారు. అన్న క్యాంటీన్, అలాగే డొక్కా సీతమ్మ పేరు మీద అన్నదాన క్యాంటీన్లు కూడా పెట్టాలని అనుకోవటం చాలా సంతోషమన్నారు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గాలలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తుండడం సంతోషమన్నారు. ఇంత వరకూ ఏ నాయకునికి రాని ఆలోచన మీ మదిలో రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టమని చెప్పుకొచ్చారు. ఆకలితో అలమటించే వారికి అన్నపూర్ణ తల్లిగా సేవలు చేసిన ఆ మహాతల్లి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రతిరోజూ అన్నదానం ప్రారంభించే ముందు ఆమె చిత్రపటానికి అగరు వత్తులు వెలిగించి ప్రారంభిస్తే చాల బాగుంటుందని సూచించారు.

## మాముడూరు ప్రధాన రహదారి అధ్వాన్నం

### అధికారులు పట్టించుకోవాలని గ్రామస్తుల వినతి





(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 20)

సంగం-చేజర్ల ప్రధాన రహదారి అయిన మాముడూరు గ్రామ పంచాయతీ సచివాలయం దగ్గర అధ్వానంగా ఆర్ అండ్ బి రోడ్డు ఉండటం వలన 24వ తేదీ సైక్లోన్ ఉండటంతో ఆ ప్రధాన రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉందంటున్నారు ప్రజలు. జిల్లా ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకుని బురదమయమైన ప్రధాన రహదారిని, గుంతల మయం అయిన ఆ రహదారికి మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని మాముడూరు గ్రామస్తులు జిల్లా ఆర్ అండ్ బి అధికారులు కోరుతున్నారు. ఈ సమస్యపై జిల్లా సంబంధిత అధికారులు దృష్టి కేంద్రీకరించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అల్లంపాటి నారాయణరెడ్డి, యానాదిరెడ్డిలు డిమాండ్ చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలుకుండా జాగ్రత్తలు

### సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 20)

వెలిగండ్ల పంచాయతీలో రోడ్లమీద ఉన్న మురికి, మట్టి, చెత్త చెదారం సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఆధ్వర్యంలో తొలగించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుకుండా, రోడ్లమీద మురుగు, మట్టి చెత్తా చెదారం తీయించి, బ్లీచింగ్ చల్లించారు. గ్రామ ప్రజలకి ఎటువంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. సహకరిస్తున్న గ్రామస్తులకు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణ అభివృద్ధే నా ధ్యేయం

### ఎమ్మెల్యే ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 20)

కనిగిరి పట్టణ అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో జనాభా సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రజలతో పాటు వాహనాల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతుందన్నారు. కానీ రోడ్లు మాత్రం పూర్వం లాగే ఉండడంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. దీని వల్ల అత్యవసర రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. కనిగిరి రూపురేఖలు మార్చేందుకు తన వద్ద ప్రణాళికలు ఉన్నాయని, అందుకు అందరి సహకారం అవసరమన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన ప్రస్తుత తరుణంలో వాగులు, వంకల ఆక్రమణలు తొలగించి పెద్ద చెరువు, నాగులుచెరువు కు వర్షపు నీరు వచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఇంటింటికి కుళాయి కనిగిరి ప్రజల తీరని కోరిక అని, ఆ పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు అధికారులు, పాలకవర్గం కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణతో మాట్లాడి అధిక నిధులు తెస్తామన్నారు. ఆక్రమణల తొలగింపు వల్ల కొద్ది మందికి నష్టం జరిగినా ట్రాఫిక్ సమస్య దృష్ట్యా తప్పు లేదన్నారు. పట్టణ ప్రజలు పార్టీలకు అతీతంగా కనిగిరి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి రూ.82 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్యాలయంతో పాటు చేపలు, మాంసం మార్కెట్ల నిర్మాణానికి రూ.13 కోట్లతో నివేదికలు తయారు చేయడం జరిగిందన్నారు. ఈ నిధుల మంజూరుకు ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కమిషనర్ టివి రంగారావు మాట్లాడుతూ పారిశుధ్య పనుల మెరుగు కోసం 30 మంది కార్మికులను అదనంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో 60 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## కౌలు రైతులకు అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 20)

మండల కేంద్రంలోని హాజీపురం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల పై కౌలు రైతులకు పంటసాగు హక్కు పత్రము, రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల తహసీల్దార్ కె కిషోర్ కుమార్‌రెడ్డి, ఏవో గోపి కృష్ణ ఎంపీటీసీ, హాజీపురం, మిట్టపాలెం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నేడు పయ్యావుల ప్రసాద్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 20)

పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ 52వ జన్మదిన వేడుకల కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రమైన పుల్లల చెరువులో 52 కేజీల భారీ కేక్‌ను కట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పయ్యావుల ప్రసాద్ అభిమానులు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 20)

సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర రావుతో కలసి డయేరియా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య భద్రతపై.. సంబంధిత శాఖల అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం అన్నారు. గ్రామ, పట్టణ స్థాయిలో వైద్యారోగ్య, ప్రజారోగ్య, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది బాధ్యతగా, విధిగా పనిచేస్తేనే.. ప్రజారోగ్య భద్రత సాధ్యం అవుతుందన్నారు. సంబందిత అధికారులు తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఏఎన్ఎం, ఆశ, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ పరిధిలోని అన్ని రకాల మంచినీటి పథకాల నిర్వహణలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలో ఇంకనుండి ప్రతి శుక్రవారాన్ని డ్రైడే గా కాకుండా ప్రతి రోజు డ్రై డేగా పాటించాలన్నారు. ప్రతి రోజు డ్రై డే అమలు జరిగేలా మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, తహసీల్దార్లను, డివిజన్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు వేడి నీటిని తాగడం, స్వీయ పరిశుభ్రతను పాటించడంపై అవగాహన, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లాలో




ఎక్కడా డయేరియా, డెంగీ, మలేరియా వంటి కేసులు రాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా డయేరియా సంబంధిత కేసులు గుర్తించినట్లయితే ఆయా గ్రామాల్లో తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల పారిశుద్ధ్యంపై సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, భోజనశాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. హాస్టళ్లలో విధిగా పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఎక్కడా కూడా నీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలల పరిధిలోని వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ చర్యలను పరిశీలించాలన్నారు. తరచూ నీటి ట్యాంకులని శుభ్రం చేయాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు




ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే.. పిల్లల శుభ్రత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు వ్యక్తిగత పారిశుధ్యం, పోష్టికాహార ఆహారపు లావాట్ల గురించి తెలియజేయాలన్నారు. అలాగే వర్షపు నీరు నిల్వ లేకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచి.. తరచూ శానిటేషన్ చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. తరచూ తాగునీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహిం చాలన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, డివిజన్ స్థాయిలో డివిజన్ స్థాయి అధికారులు ఈ విషయాలపై పూర్తీ స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సిఈఓ మాధురి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, సాంఘిక సంక్షేమ సఖ డిడి లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజన, వివిధ శాఖల అధికారులు, క్షేత్ర స్థాయిలో డివిజనల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి పై ఇంటింటి సర్వే



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 20)

మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కరేడు వైద్యాధికారి కె శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. శరీరంపై స్పర్శ లేని, రాగి రంగు మచ్చలు లేదా పొడలు ఉన్నచో సంబంధిత ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే కార్యక్రమానికి వచ్చినప్పుడు వారికి చూపించిన వారు ఆ మచ్చలు ఏ రకమైన మచ్చలో తెలియపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎవరికైనా అనుమానం ఉన్న ఎడల సంబంధిత ఆశా కార్యకర్తను కానీ ఆరోగ్య కార్యకర్తను లేదా వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసరావు, ఎంఎల్ హెచ్‌పీ మణెమ్మ, ఏఎన్ఎం, ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్, శోభ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# మల్లాపాలెం పెద్దమ్మ ఆలయంలో చోరీ

### రూ.60 వేల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

### క్లూస్ సేకరించిన ఎస్ఐ ఫాతిమా





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 20)

మండలంలోని మల్లాపాలెం గ్రామపంచాయతీలో పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగినట్లు ఆ గ్రామ పెద్దలు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పుల్లలచెరువు ఎస్ఐ ఫాతిమా మల్లా పాలెం గ్రామంలోని పెద్దమ్మ ఆలయం దగ్గరికి వెళ్లి ఆలయ పరిసరాలని పరిశీలించి మార్కాపురం నుంచి క్లూస్ టీంని పిలిపించి గుడి వద్ద ఆధారాల్ని సేకరించారు. తొలి ఏకాదశి పండుగ అనంతరం ఆలయం వద్ద ఉన్న ఉండిలోని డబ్బులని గ్రామస్తులు లెక్కించి గ్రామ పెద్దల సమక్షంలో మరల హుండీలో నే ఉంచి ఇంటికి వెళ్లినట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు. భక్తుల ద్వారా హుండీలో వచ్చిన డబ్బులు సుమారు 60 వేల రూపాయలు ఉన్నట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఈ దొంగతనం జరగడంతో శనివారం ఉదయాన్నే ఈ విషయం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. చాలావరకు ఎవరైనా తెలిసిన వారే ఈ డబ్బుని తీసి ఉండొచ్చు అని అనుమానిస్తున్నారు. గ్రామానికి గుడి సుమారు అర కిలోమీటరు దూరం ఉండటంతో దొంగలు డబ్బుని దోచుకోవడానికి కొంత వీలు కలిగినట్లు పోలీసులు భావిస్తున్నారు వీలైనంత త్వరగా దొంగల్ని పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కమ్మ మహాసభకు హాజరైన ప్రకాశం జిల్లా కమ్మ సంఘం ప్రతినిధులు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)

హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రపంచ కమ్మ మహాసభ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెట్టి కుసుమ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కమ్మవారి పట్టుదల సమాజానికి వారు చేసిన సేవలు గురించి కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం కమ్మ నిపుణుల సేవలను ప్రతి రంగంలోనూ ఉపయోగించుకుంటుందని, ఐదెకరాల్లో ప్రభుత్వమే భవన నిర్మాణం కూడా చేపడుతుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కమ్మ సంఘం ప్రతినిధులుగా కంచర్ల శ్రీకాంత్, రావుల పద్మజ, బొద్దులూరి ఆంజనేయులు, చిడిపోతు వెంకటేశ్వర్లు, పావులూరి బాపయ్య చౌదరి, బత్తిన తిరుపతిస్వామి, అంజలి శ్రీనివాస్, కాట్రగడ్డ రఘు, కంచర్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెలు పండుగను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి
- దర్గా అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.5 కోట్లు
- మంజూరు చేయడం పై కృతజ్ఞతలు
- బారాషాహీద్ దర్గాలో విలేకరుల సమావేశం నిర్వహించిన టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)

నెల్లూరు బారాషహిద్ దర్గా రొట్టెల పండుగను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. బారాషహీద్ దర్గా ప్రాంగణంలో శనివారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సూచనలతో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రొట్టెల పండగను విజయవంతం చేసేందుకు అన్ని అధికారులు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేసి సహకరించారన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది భక్తులు రొట్టెల పండగ హాజరై బారాషహిద్‌లను దర్శించుకు న్నారన్నారు. గతంలో కంటే ఈ ఏడాది పారిశుధ్యంతో పాటు మౌలిక వసతులపై ప్రధానంగా దృష్టి సారించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసి భక్తులతో స్వయంగా మాట్లాడారని, బారాషాహిద్ దర్గా అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినందుకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, బారాషహీద్ దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్ భాష, ముస్లిం నాయకులు షమీ హుస్సేన్, టిడిపి నాయకులు షంషుద్దీన్, పఠాన్ సాబీర్ ఖాన్, బారాషాహిద్ దర్గా కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# క్లస్టర్ ఇంచార్జి నిర్మల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిమూలంకు ఘన సన్మానం

### సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను సత్కరించిన బత్తలవల్లం టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 20)

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాసంలో ఆయనను వరదయ్యపాలెం మండల క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు సత్యవేడు సుబ్బు, జయంతి బాబు, మురుగేష్, నరేష్, టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. సత్యవేడు నియోజకవర్గంలో వరుసగా రెండోవసారి ఎమ్మెల్యేగా ఆదిమూలం గెలవడం చాలా సంతోషంగా ఉందని, కోనేటి ఆదిమూలంకు ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. కోనేటి ఆదిమూలం ప్రజా సేవలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం,దిశగా అడుగులు వేస్తూ సామాజిక అభివృద్ధికి పెద్ధపీటం వేస్తారని బత్తలవల్లం పంచాయతీ సత్యవేడు సుబ్బు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫేక్ పాలిటిక్స్ బ్రాండ్ అంబాసిడర్ జగనే

## ఫిట్‌గా లేని వాహనం జగన్‌కు ఇచ్చారని, వైఎస్సార్సీపీ శ్రేణులు ఆరోపించాయి

## పదవి ఊడినా సీఎంకు ఇచ్చే వాహనాల కాన్వాయ్‌ను ప్రభుత్వం కొనసాగించింది

## అదీ చంద్రబాబు ప్రభుత్వం గొప్పతనం

## నికృష్ట రాజకీయంతో మరింత దిగజారొద్దు

## నువ్వు కోరుకున్నట్లు పరదాలతో కాన్వాయ్ అంటే కుదరదు

## వైసీపీ నేతలకు సూచించిన

## టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)

వైఎస్సార్సీపీ పుట్టుక నుంచి ప్రస్థానం వరకు నాటి నుంచి నేటి పతనం వరకు మీ పార్టీ ఫేక్ పాలిటిక్స్‌నే నమ్ముకున్నదని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు ఎద్దేవా చేశారు. జగన్ మీ మాట, నడక, నవ్వు, నమస్కారం కూడా ఫేక్ అని నిన్ను గమనించి వాళ్ళు ఎవరైనా చెప్పగలరని విమర్శించారు. మీకు మాత్రమే ఉన్న ఫేక్ పాలిటిక్స్ పేటెంట్‌తో మరోసారి మీ పార్టీ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నావన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో హత్యకు గురైన షేక్ రషీద్(25) కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా జగన్ కు కేటాయించిన వాహనం సౌకర్యంగా లేదని మార్గ మధ్యలో వేరే కారులోకి మారి వెళ్లారు. అంతేకాదు ఫిట్‌గా లేని వాహనం జగన్‌కు ఇచ్చారని, వైఎస్సార్సీపీ శ్రేణులు ఆరోపించాయి. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చిందన్నారు. వాహనం పూర్తి ఫిట్ నెస్‌తో ఉందని కండిషన్ చూసిన తరువాతనే వీఐపికి కేటాయించినట్లు అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు జగన్ వ్యవహారశైలి చాలా దారుణంగా ఉందన్నారు. శవ రాజకీయానికి వినుకొండ బయలుదేరిన జగన్ 5 నిమిషాలు కూడా ఆ బుల్లెట్ ప్రూఫ్ కారులో కూర్చో లేకపోయాడన్నారు. ఇదే కారులో చంద్రబాబు దాదాపు 10 ఏళ్ల ప్రయాణం చేశారు. ప్రతిపక్ష నేతగా, ఎన్ఎస్‌జీ భద్రతలో జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు కొన్ని వేల కిలోమీటర్లు అదే కారులో ప్రయాణించారని గుర్తు చేశారు. జగన్ చేసిన ప్రాజెక్టుల విధ్వంసాన్ని చాటేందుకు ఏకధాటిగా వేల కిలోమీటర్లు అదే కారులో ప్రయాణించారు, కానీ ఎక్కడా తనకు కంఫర్ట్‌గా లేదని, నా వాహనాలు మార్చండని చంద్రబాబు ఏనాడూ యాగీ చెయ్యలేదన్నారు. ప్రభుత్వం కక్ష కట్టిందని రాజకీయం చేయలేదని గుర్తు చేశారు. ఒంగోలు మహానాడుకు వస్తుంటే ప్రభుత్వ కారులో ఏసీ రాకపోతే చంద్రబాబు ఎమ్మెల్యే కారులో ప్రయాణం చేశారు. ఆనాడు బుల్లెట్ ప్రూఫ్ లేని వాహనంలో వెళ్లాల్సి వచ్చినా లెక్క చేయలేదు. గొడవ చేయలేదు . అప్పటికే మూడు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబు 75సం వయసులో అదే వాహనంలో ప్రయాణం చేశారు. ప్రజల పక్షాన పోరాడారని, ఇంతెందుకు నంద్యాలలో అరెస్టు చేసి రోడ్డు మార్గంలో తీసుకు వచ్చింది కూడా అదే తరహా సఫారీ కారులోనే అని గుర్తు ఉంచుకోవాలన్నారు. కానీ జగన్ మాజీ అయినా నెల రోజులకే ప్రభుత్వ కారు నచ్చలేదు, సౌకర్యవంతంగా లేదు అని మీరు దిగిపోయినది నిజం కదా అన్నారు. ఇదిలావుంటే జగన్ మీరు దిగిన కారులో ఏ సమస్యా లేదని, మీరు దిగిన తరువాత కూడా ఆ కారు కాన్వాయ్‌ను ఫాలో అయినదా లేదా తెలుసుకో అన్నారు. అయ్యా జగన్ రెడ్డి నీకు కంఫర్ట్ లేదు అంటే నీకు నచ్చిన కారు కొనుక్కో, కానీ ప్రభుత్వం సెక్యూరిటీ తగ్గించిందనే తప్పుడు ప్రచారం ఎందుకు అని ప్రశ్నిస్తున్నామన్నారు. వినుకొండ వెళుతున్న మీకు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చారు. కావాలంటే పక్కనే ఉన్న మీ సెక్యూరిటీని అడిగి వాస్తవాలు చెబుతారన్నారు. పదవి ఊడిన తరువాత కూడా నీకు సీఎంకు ఇచ్చే వాహనాల కాన్వాయ్‌ను కొనసాగించారంటే అదీ చంద్రబాబు ప్రభుత్వం గొప్పతనమన్నారు. దానిపైనా ఫేకు చేసి నీకు మాత్రమే సాధ్యమైన నికృష్ట రాజకీయంతో మరింత దిగజారొద్దని తెలిపారు.

ప్రతిపక్ష హోదా కూడా లేని నీకు, నువ్వు కోరుకున్నట్లు 946 మంది భద్రతతో, పరదాలతో, చెట్ల నరికివేతతో, బారికేడ్లతో కాన్వాయ్ సాగాలంటే మాత్రం కుదరదన్నారు. ఇప్పటికైనా ఫేక్ ప్రచారాలు, అవాస్తవాలు మాని నువ్వెళ్లిన శవ రాజకీయం పండిందో లేదో లెక్కలు వేసుకోవాలని సూచిస్తున్నామని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు ఎద్దేవా చేశారు.

# ఆజాద్ నగర్‌ను పరిశీలించిన నాయకులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 20)

మాచర్ల పట్టణంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యాదర్శి బండ్ల శ్రీను, మాచర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, నాగూర్ బాషా,కంభం పాటి దానం బాబు శనివారం 31వ వార్డు ఆజాద్ నగర్ పరిశీలించారు. ఆ వార్డు లో డ్రైనేజీ (మురికి కాలువలు) అస్తవ్యస్తంగా తయారైందని, వాటి వలన అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అక్కడున్న గవర్నమెంట్ పాఠశాల కూడా పరిశీలించి చదువుకుంటున్న ప్రతి స్టూడెంట్‌కి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని, ఈ విషయాన్ని బ్రహ్మానంద రెడ్డి వద్దకు తీసుకుని వెళ్లి ఆ వార్డులో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందికరంగా లేకుండా చేస్తామని చెప్పారు.

# పొంగి పొర్లుతున్న ఎత్తిపోతల జలపాత అందాలు

## చూసేందుకు తరలివస్తున్న సందర్శకులు






(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 20)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతలకు వరద ప్రవాహం పెరిగింది గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎత్తిపోతల జలకళ ను సంతరించుకుంది. ఎగువన వర్షాలు భారీగా పడుతుండటంతో వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద నీరు ఎత్తిపోతలకు చేరుకుంటుంది. ఎత్తిపోతల 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. జలపాత అందాలు చూసేందుకు సందర్శకులు ఎత్తిపోతల చేరుకుంటున్నారు.

# కేబుల్ వైర్లతో ఇబ్బందులు


## కేబుల్ వైర్ల యాజమాన్యం స్పందించాలని కోరుతున్న అగ్రహారం రైతులు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 20)

మండలంలోని కెల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జి.అగ్రహారం ఒంగోలు వయా పొదిలి హైవే ఆర్‌అండ్ బీ రహదారి పక్కన 11 కేవీ విద్యుత్ లైన్‌లకు కేబుల్ వైర్లు లాగడంతో వర్షాల కారణంగా కేబుల్ వైర్లు కిందకి జారి వేలాడుతూ ఉండడంతో రైతులు వ్యవసాయం కోసం పొలాల్లోకి ట్రాక్టర్లతో వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని అగ్రహారం రైతులు వాపోతున్నారు. ఒంగోలు వైపు నుంచి పొదిలి వైపుకు వెళ్లే విద్యుత్ స్తంభాలకు ప్రైవేట్ కేబుల్ వైర్లు లాగడంతో వ్యవసాయ ట్రాక్టర్లకు ఇబ్బందికరంగా మారిందని ఆ కేబుల్ వైర్లను తెంచేందుకు రైతులకు ఇష్టం లేక విలేకరులకు తెలిపారు. సంబంధిత కేబుల్ వైర్లు యజమాన్యం వెంటనే స్పందించాలని మద్రిపూడి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమేష్ చౌదరి తెలిపారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



జేవీవీ గయాజ్

(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, జులై 20)

ప్రస్తుత సమాజంలో బాలికలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనికోసం చదువు ఒక్కటే ఏకైక మార్గం అని జన విజ్ఞాన వేదిక జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా అన్నారు. సీఎస్ పురం మండలం కేజీబీవీ పాఠశాలలో చదువులు - విలువలు అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేజీబీవీ పాఠశాల ఎస్ఓ రేష్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ బాలికలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించాలంటే చదువు తప్పనిసరని ఆయన అన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని గొప్ప గొప్ప ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని, పేదరికం చదువుకు అడ్డం కాకూడదని ఆయన అన్నారు. శ్రమను నమ్ముకుంటేనే జీవితం ఆకలితో అలమటించకు నా నేస్తం ఒడిదుడుకుల ముళ్ళబాటర మన పయనం సాగిపో కనిపిస్తోందన్నారు. పూలవనం అంటూ పాట పాడి ఉద్రుతలు ఊగించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సిఎస్పురం మండల ఎంఈఓ ప్రసాద్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చదువు కోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తుందని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు చదివి మంచి స్థానాల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందని, మంచి భోజన సదుపాయాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్న కేజీబీవీ పాఠశాలలు ఎంతో మందికి ఉపయోగపడుతున్నాయన్నారు. అదేవిధంగా విద్యార్థులు అన్నీ రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కెటిసి పాపారాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా మంచి ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలని గోల్ రీచ్ కావాలంటే అనేక రకమైన క్రమ పద్ధతుల్ని విద్యార్థిని, విద్యార్థులకు పాటించాలని ప్రతి ఒక్కరు జాగ్రత్తతో ఉండాలని మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫణి రిసోర్స్ పర్సన్ ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువులు, ఉద్యోగాలు అనే అంశం మీద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, బాగా చదువుకోవాలని విద్యతో పాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది అదేవిధంగా విద్యార్థులు ఎంతో ఆసక్తికరంగా పాల్గొన్నారు.



# ఎస్ఐ తిరుమలరావు సేవలు అభినందనీయం





(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, జులై 20)

కత్తి మీద సాము లాంటిది పోలీస్ వృత్తికి వన్నె తెచ్చేలా నిరంతరం శ్రమిస్తూ ప్రజా సమస్యల పట్ల చక్కటి పరిష్కారం చూపేలా తిరుపతి జిల్లా, దొరవారి సత్రం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జె.తిరుమల్ రావు అన్నారు. నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం తన స్వగ్రామానికి తిరుగు ప్రయాణం అయిన వృద్ధుడికి నడవలేని స్థితిలో ఆసుపత్రిలో కుప్పకూలడంతో ఆ వృద్ధుని అక్కున చేర్చుకొని తన భుజాల మీద నడిపించుకుంటూ తీసుకువెళ్లి ఆటో ఎక్కించి స్వగ్రామానికి భద్రంగా చేరేలా చేయడంతో ఎస్పై చేసిన మానవతా సాయాన్ని అందరూ శభాష్ సేవకుడా అంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. అతి చిన్న వయసులోనే పోలీసు వృత్తిలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారిగా నేరస్తుల పాలిట సింహ స్వప్నంగా మారి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేసే అధికారిగా అందరి నోట జేజేలు అందుకున్నారు ఎస్సై తిరుమల రావు అన్నారు. తన వృత్తిలో నిరాడంబరంగా సేవా దృక్పథంతో పేదవారికి తన వంతుగా మేలు చేస్తూ అన్యాయం జరిగిన వాళ్ళకి న్యాయం చేస్తూ ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఒంగోలు పాల డెయిరీని పున:ప్రారంభించాలి

## మూత వేసిన పాల కేంద్రాన్ని సందర్శించిన సిపిఐ బృందం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)**

ఒంగోలు పాల డెయిరీని పున:ప్రారంభించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఒంగోలు డెయిరీలో శనివారం ఆయన, సీపీఐ బృందంతో కలిసి పర్యటించి మూత వేసిన పాల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సొమ్మును గత ప్రభుత్వం అమూల్ పాల డెయిరీగా మార్చి రైతుల సొమ్ము, కార్పొరేట్ యాజమాన్యానికి ధారాదత్తం చేశారని, కోట్ల రూపాయలు రైతులకు సొమ్ము ప్రజల సొమ్ము నిరుపయోగంగా చేశారన్నారు. ప్రభుత్వం స్పందించి దీనిపై ఎంక్వయిరీ చేయించి డెయిరీ మరలా పూర్వ వైభోగం వచ్చేలా చేసి రైతన్నను ఆదుకోవాలన్నారు. దీని ద్వారా జిల్లాలో కొంతవరకు నిరుద్యోగులకు భృతి కలుగుతుందని, ఈ విషయంపై ముఖ్యమంత్రిని కలుస్తామన్నారు. ఆసియా ఖండంలోనే, అతిపెద్దది అయిన పాలపొడి ఫ్యాక్టరీ, కోట్ల రూపాయలయ్యే యంత్రాలను, నిరుపయోగంగా పడేయటం సరికాదని, గతంలో ఫ్యాక్టరీలో పనిచేసిన ఉద్యోగుల బకాయిలు పాలు రైతుల బకాయిలు అన్నీ కూడా చెల్లించాలని, అవసరమైతే రాష్ట్రస్థాయిలో కలిసి వచ్చే పార్టీలని వివిధ సంఘాలని కలుపుకుని డెయిరీ పునరుద్ధరణకు ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశం, నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్ కెవి కృష్ణ గౌడ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, కే వీరారెడ్డి, కందుకూరి సుభానాయుడు, కొత్తకోట వెంకటేశ్వర్లు, నూనె మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపట్నం సచివాలయం సందర్శించిన జేసీ గోపాలకృష్ణ



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 20)**

జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ శనివారం ఉదయం కొత్త పట్నం మండలం, అల్లూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి సుమోటో క్యాష్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ వివరాలను, వెరిఫికేషన్ ప్రక్రియలో వస్తున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్‌డిఓ సుబ్బారెడ్డి ఉన్నారు.



# ఆర్‌అండ్‌బి పనులు త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 20)**

జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా చేపట్టి పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరెట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై ఆ శాఖ ద్వారా చేపడుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా చేపట్టి పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో అత్యవసరంగా చేపట్టవలసిన రోడ్డు మరమ్మతు పనుల ప్రతిపాదనలు తయారుచేసి నివేదించాలని జిల్లా కలెక్టర్, ఆర్‌అండ్‌బి శాఖ ఎస్‌ఈను ఆదేశించారు. ఈ సందర్భంగా రహదారులు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న, ప్రతిపాదిత పనుల వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఎస్‌ఈ దేవానందం, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ మరింత మంచి పదవులు అధిరోహించాలి

## బారా షాహీద్ దర్గాను సందర్శించిన జనసేన నాయకులు గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, జమీర్ భాయ్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)**

జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారని, ఆయన మరింత మంచి పదవులు అధిరోహించి, ప్రజా రంజక పాలన సాగించాలని జనసేన నాయకులు గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, జమీర్ భాయ్ ఆకాంక్షించారు. శనివారం బారా షాహీద్ దర్గాలో జనసేన నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంకల్ప దీక్షతో సాగుతున్న అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సీఎం కావాలని, గత నాలుగేళ్ల నుంచి బారాషాద్ దర్గాలో రొట్టెలు అందుకోవటం జరిగిందన్నారు. అందరి దేవుళ్ళ దీవెనలతో పాటు ప్రకృతి కూడా మాకు సహకరించి మా అధ్యక్షుడు డిప్యూటీ సీఎం అయ్యారన్నారు. 12మంది అమరవీరులను తమకోర్కెలు తీర్చుకునేందుకు,తీరిన వారు మొక్కు చెల్లించుకునేందుకు ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ కిక్కిరిసిందన్నారు. కుల,మతాలకతీతంగా కలిసి మెలసి చేసుకొనే ఈ విశిష్ట పండుగ మన నెల్లూరులో జరగడం మన అదృష్టమన్నారు. 12 మంది వీరులకు స్మారకంగా ప్రతి సంవత్సరం భక్తులు కోర్కెలు తీరుస్తున్న బారాషాహీద్ దర్గా వద్ద ఏర్పాట్లను ఈ సారి ప్రజా నాయకులు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యానికి గురికాకుండా అన్ని వసతులు సమకూర్చారన్నారు.



# రొట్టెల పండుగపై పూర్తి విశ్వాసం కల్గిన వ్యక్తిని నేను

### స్వర్ణాల చెరువులో సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావాలి రొట్టెలు పట్టుకున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దర్గాలో పూజలు చేసి రొట్టెలు పట్టుకుంటే సంకల్పం నెరవేరుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)**

గత ఏడాది చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని రొట్టె పట్టుకున్నాను నెరవేరిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంచి మనస్సుతో ఐదు కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు విజయవంతం అయితే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారన్నారు. చంద్రబాబు ఆదేశాలతో ఆరు సూపర్ సిక్స్ పథకాల రొట్టెలు పట్టుకున్నానన్నారు. సీఎం అనుభవంతో ఖచ్చితంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అవుతాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత జగన్మోహన్ రెడ్డి ఇదేళ్ల పాలన నిర్ణయాలతో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందన్నారు. రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు మాత్రమే రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడపగలరని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు. సీఎం చంద్రబాబు కష్టంతో పాటు బారాషహీదుల ఆశీస్సుల ఉండాలని కోరుకుంటూ, రొట్టెలు పట్టుకున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు.

# చెన్నకేశవస్వామి తిరునాళ్లలో టీడీపీ నాయకుల పూజలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 20)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 12వ డివిజన్ చింతారెడ్డిపాలెంలో చెన్నకేశవస్వామి తిరునాళ్ల సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవస్థానంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మాజీ నందిమండలం భాను శ్రీ, టిడిపి నాయకులు దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజా సేవలో రెడ్ క్రాస్ ముందుండాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 20)**

ప్రజలకు సేవలను అందించడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ప్రకాశం జిల్లా శాఖ తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరెట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశమై, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేపడుతున్న సేవలు, కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సేవలను అందించడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖ తన వంతు తోడ్పాటు అందించాలన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రకాష్ బాబు, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేపడుతున్న సేవలు, కార్యక్రమాలను గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రూపొందించిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సి.వేంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి, సెట్నల్ సిఈఓ లోకేశ్వర రావు, ట్రెజరర్ రాఘవయ్య, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల, బాలికలకు సరైన చేయూతతో మెరుగైన సమాజం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 20)**

తల్లిదండ్రుల చేత నిర్లక్ష్యానికి గురైన, లైంగిక వేధింపులకు గురైన బాల, బాలికలకు సరైన చేయూత ఇవ్వటం ద్వారా మెరుగైన సమాజం సృష్టించవచ్చని ఎనిమిదో జిల్లా అదనపు న్యాయమూరి, ఇన్చార్జి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మ నా రాజా అన్నారు. శనివారం ఒంగోలు పట్టణంలోని బాలసదన్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల గురించి తెలుసుకున్నారు. మెరుగైన సదుపాయాల కోసం అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో బాలసదన్ పర్యవేక్షకురాలు జీవిత, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com